




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 11 ఆగస్టు 2025 - పేజీలు 8




# ఉచిత విద్యలో.. లోపాలు..!

**పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా ఉంది ఆర్టీఈ చట్టం పరిస్థితి. ఒకటవ తరగతి లోనే ప్రవేశాలు అనే నిబంధన ఉండటం వల్ల ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం నిర్వీర్యమైంది. లక్షల్లో అప్లికేషన్లో నమోదు అవుతున్న ఒకటవ తరగతి నిబంధన ఉండటం వల్ల 20శాతం మంది విద్యార్థులు కూడా ప్రైవేటు స్కూళ్లల్లో చేరలేకపోతున్నారు. ఇది ఇలా ఉంటే కేటాయించిన సీట్లు కూడా భర్తీ కాని కారణంగా ఏపీ లో సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు అదనపు నోటిఫికేషన్ శనివారం జారీ చేశారు. దీని ప్రకారం ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించింది. దరఖాస్తులను పరిశీలించి 21న విద్యార్థుల అర్హతను నిర్ధారిస్తారు. 25న లాటరీ ద్వారా ఫలితాలను ప్రకటిస్తారు. 31న పాఠశాలల్లో అడ్మిషన్లను ఖరారు చేయనున్నారు.**

**- పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య**

- ప్రవేశాలకు అదనపు నోటిఫికేషన్ జారీ
- ఈనెల 12 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు
- ఒకటో తరగతిలో ప్రవేశం నిబంధన సడలించాలి
- ప్రతి తరగతిలో ప్రవేశాలకు అనుమతించాలి
- పారదర్శకంగా లాటరీ నిర్వహించాలి
- ఆర్టీఈ చట్ట సవరణ అనివార్యం

బలహీన, వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉచిత, నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 (ఆర్టిఈ) రూపొందింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరం కోసం ప్రైవేటు అన్‌ఎయిడెడ్ స్కూళ్లలో 25శాతం సీట్లను రిజర్వ్ చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సీట్ల కేటాయింపు ఆన్‌లైన్ లాటరీ విధానం ద్వారా జరుగుతుంది. అయితే ఈ విధానం పారదర్శక లోపం గా ఉందని ప్రజాభిప్రాయం. లాటరీలో ఎంపిక కాని విద్యార్థుల భవిష్యత్తు ఏమిటి అనే ప్రశ్న తలెత్తుతుంది. 1వ తరగతిలోనే దరఖాస్తు చేయాలనే నిబంధన సరికాదని, ఈ నిబంధన లోపభూయిష్టంగా ఉందని మెజారిటీ అభిప్రాయం ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లా (గుంటూరు, పల్నాడు) స్థానిక గణాంకాలు తల్లిదండ్రుల ఆవేదన మరియు విధానపరమైన లోపాలతో ఈ అంశాలను విశ్లేషిస్తుంది. ఆర్టీఈ చట్టం సెక్షన్ 12(1)(సి) ప్రకారం, ప్రైవేటు అన్‌ఎయిడెడ్ స్కూళ్లు 1వ తరగతిలో 25శాతం సీట్లను ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు, ఎస్ సీ, ఎస్ టి, ఓబీసీ, మరియు ఇతర బలహీన వర్గాలకు ఉచితంగా కేటాయించాలి. ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 అనాథలు, హెచ్ఐవీ బాధితుల పిల్లలు, దివ్యాంగులకు 5శాతం. ఎస్ సీ, ఎస్ టి, ఓబీసీ, మైనారిటీలకు 10శాతం, ఆర్థికంగా వెనుకబడిన ఇతర వర్గాలకు ( ఈడబ్ల్యూఎస్ ) 10శాతం రిజర్వేషన్లుగా కేటాయించారు. ఏప్రిల్ 28 సాధారణ నోటిఫికేషన్ ఇచ్చి సీట్లు భర్తీ చేయాలని చూశారు. కానీ అనేక లోపాల వల్ల కేటాయించిన సీట్లు కూడా భర్తీ కాలేదు. దాని ఫలితంగా ప్రస్తుతం అదనపు నోటిఫికేషన్ ఇచ్చారు.

**దరఖాస్తులు లక్షల్లో సీట్లు వేలల్లో**

2023-24 విద్యా సంవత్సరంలో ఏపీ లో విద్యాహక్కు చట్టం కింద 1.2 లక్షల దరఖాస్తులు వచ్చాయి, కానీ 55,000 సీట్లు మాత్రమే కేటాయించబడ్డాయి. 2024-25లో రాష్ట్రవ్యాప్తంగా 45,000 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందారు, కానీ వీరిలో 12శాతం మంది ఫీజు చెల్లించాల్సి వచ్చింది. 2013-14లో రాష్ట్రంలో కేవలం 5శాతం సీట్లు మాత్రమే విద్యాహక్కు చట్టం కింద భర్తీ అయ్యాయి, ఇది రాజస్థాన్ (64.9శాతం) వంటి రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువ.

**ఉమ్మడి గుంటూరులో**

ఉమ్మడి గుంటూరు జిల్లా (గుంటూరు, పల్నాడు)లో ఆర్టీఈ అమలు రాష్ట్ర సగటుతో పోలిస్తే కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ, సమస్యలు లేకపోలేదు. 2024-25లో గుంటూరు జిల్లాలో 12,500 దరఖాస్తులు వచ్చాయి, కానీ 5,200 సీట్లు మాత్రమే కేటాయించబడ్డాయి. పల్నాడు **మిగతా 3వ పేజీలో**

### పేదలకు మెరుగైన వైద్యం అందించడమే

# ప్రభుత్వ ధ్యేయం

- కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని వెల్లడి
- రూ. 27 కోట్లతో రైల్వే స్టేషన్ అభివృద్ధి

**తెనాలి, మేజర్ న్యూస్ :** కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం తెనాలిలో పర్యటించారు. పట్టణంలోని పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలను కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ వార్డు సహా క్యాజువాలటీలకు వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వైద్యులతో మాట్లాడారు. ఆసుపత్రిలో వైద్య సేవలు సౌకర్యాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎవరికి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం డాక్టర్ పెమసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో సౌకర్యాలను పరిశీలించేందుకు **మిగతా 3వ పేజీలో**









### అనధికార లే-ఔట్ల క్రమబద్ధీకరణకు

# 30 రోజులే గడువు

- పల్నాడు జిల్లాలో 127 అక్రమ లే-ఔట్లు
- 248.31 ఎకరాలు

**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య**

ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అనధికార లేఔట్లు మరియు ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్)ను పునరుద్ధరిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ స్కీం పరిధిలో జారీ చేసిన తాజా నోటిఫికేషన్ ప్రకారం అక్రమ లే-ఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన లేదా నిబంధనలు ఉల్లంఘించిన ఆస్తి యజమానులకు తమ ప్లాట్లను చట్టబద్ధంగా క్రమబద్ధీకరించుకునేందుకు 30 రోజుల గడువు విధించింది. ఈ గడువు ఇకపై పొడిగించబడదని పురపాలక శాఖ స్పష్టం చేసింది. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలలో 127 అనధికార లే-ఔట్ల ఉన్నాట్లు అధికారులు గుర్తించారు.

**నరసరావుపేటలో 55 లే-ఔట్లలో 36.84 ఎకరాలు,**

చిలకలూరిపేట17 లే-ఔట్లు (5.46 ఎకరాలు),

**మిగతా 3వ పేజీలో**

## నేడు డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**– నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో సోమవారం డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.


## లక్కరాజు గార్లపాడులో కార్డాన్ సెర్చ్




**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని లక్కరాజు గార్లపాడు లో ఆదివారం పోలీసులు కార్డాన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించమని డి. ఎస్. పి మెదరమెట్ల హనుమంతురావు తెలిపారు. ఇందులో భాగంగా సరైన పత్రాలు లేని 35 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటో లు మూడు గొడ్డళ్ళు ఒక బరిసెను స్వాధీనమచేసుకున్నమన్నారు. సమస్యాత్మక గ్రామాలు, వినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగకుండా ఉండేందుకే ఈ తనిఖీలు నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి రూరల్ సిఐ ఎం సుబ్బారావు, అచ్చంపేట సిఐ శ్రీనివాసరావు ఎస్సై లు అమినుద్దీన్, పవన్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం : మంత్రి మనోహర్

**– పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి నాదెండ్ల**




**తెనాలి, మేజర్ న్యూస్ :**

స్త్రీ శక్తి పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానున్నదని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా తెనాలి ఆర్టీసీబస్ స్టేషన్ ను ఆయన ఆదివారం సందర్శించారు. అక్కడ ఉన్న మహిళ ప్రయాణికులతో మాట్లాడి ఏ విధమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలో అడిగి ఆర్టీసీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ నుండి ఎక్కడకైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఆయన తెనాలి పట్టణం లెక్చరర్స్ కాలనీ రోడ్డులో నూతనంగా నెలకొల్పిన తెనాలి హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని కొత్తపేట లోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన డాక్టర్ గోగినేని హరి ప్రసాద్ రావు శత జయంతి మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ గోగినేని ప్రసాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గోగినేని ఉమ, ప్రముఖ వైద్యులు పాటిబండ్ల దక్షిణామూర్తి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ముందు జాగ్రత్తలతో పక్షవాతం నిరోధించవచ్చు

**– ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి . నటరాజ**




**గుంటూరు మేజర్ న్యూస్ :** మధుమేహ బాధితులు రక్తంలో షుగర్ శాతంను ,అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవడం ద్వారా ప్రమాదకర పక్షవాతం నిరోధించవచ్చునని ప్రముఖ న్యూరాలజిస్ట్ ,నటరాజ్ న్యూరో కేర్ వ్యవస్థాపకులు డాక్టర్ పి. నటరాజ అన్నారు. 2/1 బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ సమావేశ మందిరంలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా ప్రతినెలా రెండవ ఆదివారం నిర్వహిస్తున్న స్పెషలిస్టుల ఉచిత వైద్య శిబిరములలో భాగంగా ఆదివారం ఉదయం నిర్వహించిన" మెదడు నరముల వ్యాధుల శాస్త్రీయ అవగాహన సభ– ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ నటరాజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ,అధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్అధ్యక్షత వహించారు. డాక్టర్ పి. నటరాజ ప్రసంగాన్ని కొనసాగిస్తూ మధుమేహం, అధిక రక్తపోటు బాధితులలో చాలామంది బీపీ ,షుగర్లను నియంత్రణలో ఉంచుకోవడంలేదని అందువలనే పక్షవాతంకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .అంతేకాక దీర్ఘకాల బాధితులు చాలామంది న్యూరోపతికి గురవుతున్నారు అన్నారు. ఇందులో రెండు రకాలు ఉన్నాయన్నారు. మొదటిది పెరిఫెరల్ న్యూరోపతి కాగా రెండోది ఆటనామిక్ న్యూరోపతి అన్నారు. న్యూరోపతిలో నాడీ కణాల దెబ్బతింటాయన్నారు. దీనివల్ల ముఖ్యంగాకాళ్లలో, పాదాలలో తిమ్మిర్లు, మొద్దుబారి పోవటం, మంటలు, చురుకులు వస్తాయన్నారు. ఇవి రాత్రిపూట ఎక్కువగా ఉంటాయన్నారు. అటనామిక్ న్యూరోపతిలో గుండె, ,జీర్ణాశయం, మూత్రశయం తదితర అవయవాలు పనితీరులో మార్పునకు కారణం అవుతుందన్నారు. దీనికి చికిత్స చేయడం అంత తేలిక కాదన్నారు .మధుమేహ బాధితుల్లో మతిమరపు, పార్కింసన్స్ వ్యాధిలుకూడా ఎక్కువగా గుర్తిస్తున్నామన్నారు. మధుమేహం ,అధిక బిపి బాధితులు తొలి దశలోనే ఈ రెండు దీర్ఘకాల వ్యాధులను గుర్తించి వైద్యుని పర్యవేక్షణలో అదుపులో ఉంచుకోవడం ద్వారా మెదడు, నరముల సంబంధం వ్యాధులను చాలావరకు నియంత్రించ వచ్చునన్నారు. దీంతోపాటు ధూమపానం ,మద్యపానం గుట్కా, పొగాకు నమలడం వంటి దుర్వాసనలకు దూరంగా ఉండాలన్నారు. సభలో పాల్గొన్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి .ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రజలలో శాస్త్రీయ అవగాహన కలిగించడం ద్వారా వివిధ వ్యాధుల నియంత్రణేలక్ష్యంగా స్పెషలిస్టులతో ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యవంతమైన ప్రజలతోనే ఏ దేశం అభివృద్ధి అయినా ఆధారపడి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై దృష్టిసారించి మెడిటేషన్ ,యోగ, వాకింగ్ వంటి శారీరక వ్యాయామాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు .సభాధ్యక్షులు, సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టీ సేవ కుమార్ మాట్లాడుతూ చాలామంది ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం లేదన్నారు . ముఖ్యంగా యువత అనారోగ్యం కుటుంబం , రాష్ట్ర ,దేశ ఆర్థిక పరిస్థితిపై ప్రభావం చూపుతుందన్నారు. ప్రతి ఒక్కరు వయసుతో సంబంధం లేకుండా ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించాలన్నారు. మద్యపానం, ధూమపానం గుట్కా ,గంజాయి వంటి దుర్వేసనాలకుదూరంగా ఉండాలన్నారు. ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా శారీరక వ్యాయామంకు కొంత సమయం కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సభలో ఎస్ హెచ్ ఓ మేనేజర్ పి .నిర్మల రాణి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థసభ్యులు మేకా రామారావు,టి. వి. సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు. సభానంతరం మెదడు ,నరముల వ్యాధుల బాధితులను డాక్టర్ పి. నటరాజ పరీక్షించి వైద్య సలహాలు అందజేశారు.

# దండ అక్కయ్య రాఘవమ్మ కళావేదిక ప్రారంభోత్సవం

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం కాకాని గ్రామంలో నూతనంగా నిర్మించిన దండ అక్కయ్య రాఘవమ్మ కళావేదిక ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అ-రవింద బాబు ముఖ్య అతిథిగా హాజరై కళావేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. దండ అక్కయ్య రాఘవమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు దండా సత్యనారాయణ రేణుకలు ఈ కళా వేదికను నిర్మించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించగా స్థానిక ప్రజలు, విద్యార్థులు, మరియు ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా పాల్గొని కళా వేదిక నిర్మాణం వెనుక ఉన్న ఉద్దేశాన్ని ప్రశంసించారు. ఈ వేదిక స్థానిక కళాకారులకు విద్యార్థులకు సాంస్కృతిక కళాత్మక కార్యక్రమాలకు ఒక వేదికగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఈ కళా వేదిక కాకాని గ్రామంలో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా దండ అక్కయ్య రాఘవమ్మ స్మృతిని చిరస్థాయిగా నిలిపేందుకు ఒక గొప్ప కానుకగా నిలుస్తుంది అని అన్నారు. దండా సత్యనారాయణ రేణుకలు ఈ కళావేదిక నిర్మాణంలో చూపిన చొరవను ఆయన కొనియాడారు. స్థానిక విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, కళావేదిక ద్వారా భవిష్యత్తులో



నిర్వహించబడే సాంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈ కళా వేదిక గ్రామంలో కళలు సంస్కృతి మరియు విద్యా కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా మారనుంది. ఈ ప్రారంభోత్సవం కాకాని గ్రామ ప్రజలకు ఒక చిరస్థాయి జ్ఞాపకంగా నిలిచిపోనుంది.

## ఘనంగా 39వ బ్రహ్మోత్సవాలు





**వినుకొండ మేజర్ న్యూస్ :** శ్రీ అలివేలి మంగ పద్మావతి సమేత పత్రికా ప్రకటన శ్రీ అలివేలి మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి 39వ వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రీనివాస నగర్ నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఈరోజు ఆఖరి రోజు అవటంతో భారీగా తరలివచ్చిన భక్తుల నడుమ దేవస్థాన అర్చకులు ఎస్ శ్రావణ్ కుమార్ సిహెచ్ పవన్ కుమారుల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటల నుండి శ్రీ విశ్వ సేన పూజ పుణ్యాహం అగ్ని ధ్యానం నిత్య హెూమం చూర్ణ నోత్సవం 10:30 నుండి స్వామివారికి చక్ర స్నానం స్వామి 11:30 నిమిషాలకు మహా పూర్ణాహుతి మధ్యాహ్నం ఒంటి గంటకు అన్న ప్రసాదం వినియోగం సాయంత్రం 6:30 నుండి ధ్వజ అవరోహణ ద్వాదశ ప్రదర్శన సేవ పవళింపు సేవ యజమాన దంపతులకు వేద ఆశీర్వచన నీరాజనం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగం సంతానం లేని దంపతులకు రాత్రి 8 గంటల 30 నిమిషాలకు గరుడ ప్రసాదం భక్తులకు అందజేశారు ఈపత్రికా ప్రకటన శ్రీ అలివేలి మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి 39వ వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రీనివాస నగర్ నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో



ఆదివారం ఈరోజు ఆఖరి రోజు అవటంతో భారీగా తరలివచ్చిన భక్తుల నడుమ దేవస్థాన అర్చకులు ఎస్ శ్రావణ్ కుమార్ సి హెచ్ పవన్ కుమారుల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటల నుండి శ్రీ విశ్వ సేన పూజ పుణ్యాహం అగ్ని ధ్యానం నిత్య హెూమం చూర్ణ నోత్సవం 10:30 నుండి స్వామివారికి చక్రస్నానం స్వామి 11:30 నిమిషాలకు మహా పూర్ణాహుతి మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాదం వినియోగం సాయంత్రం 6:30 నుండి ధ్వజ అవరోహణ ద్వాదశ ప్రదర్శన సేవ పవళింపు సేవ యజమాన దంపతులకు వేద ఆశీర్వచన నీరాజనం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగం సంతానం లేని దంపతులకు రాత్రి 8 గంటల 30 నిమిషాలకు గరుడ ప్రసాదం భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రెడ్డి బంగారయ్య ప్రధాన కార్యదర్శి అచ్యుత కృష్ణ సుబ్బారావు కోశాధికారి కాళ్ళ రామ కోటేశ్వరరావు మరియు కార్యవర్గ సభ్యులు కార్యక్రమంలో అధ్యక్షులు రెడ్డి బంగారయ్య ప్రధాన కార్యదర్శి అచ్యుత కృష్ణ సుబ్బారావు కోశాధికారి కాళ్ళ రామ కోటేశ్వరరావు మరియు కార్యవర్గ సభ్యులు బ్రహ్మోత్సవాలు శ్రీనివాస నగర్ నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో%ూ% చూర్ణ నోత్సవం 10:30 నుండి స్వామివారికి చక్రస్నానం స్వామి 11:30 నిమిషాలకు మహా పూర్ణాహుతి మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాదం వినియోగం సాయంత్రం 6:30 నుండి ధ్వజ అవరోహణ ద్వాదశ ప్రదర్శన సేవ పవళింపు సేవ యజమాన దంపతులకు వేద ఆశీర్వచన నీరాజనం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగం సంతానం లేని దంపతులకు రాత్రి 8 గంటల 30 నిమిషాలకు గరుడ ప్రసాదం భక్తులకు అందజేశారు ఈకార్యక్రమంలో అధ్యక్షులు రెడ్డి బంగారయ్య ప్రధాన కార్యదర్శి అచ్యుత కృష్ణ సుబ్బారావు కోశాధికారి కాళ్ళ రామ కోటేశ్వరరావు మేనేజర్ వాసు కార్యవర్గ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఆంక్షలు లేకుండా హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లు ఇవ్వాలి

**ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చెవుల కృష్ణ ఆంజనేయులు, మారెళ్ల వంశీకృష్ణ**





గుంటూరు మేజర్ న్యూస్ : జర్నలిస్టుల సమస్యలు వాటి పరిష్కారం, కీలకమైన సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన ఇచ్చేందుకు ఏపీజేఎఫ్ సమయతమైనట్లు ఏపీజేఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చెవుల కృష్ణ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి మారెళ్ళ వంశీకృష్ణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం తరఫున శనివారం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు అక్రిడేషన్ సమస్య చాలా జఠిలంగా ఉందన్నారు. క్యాబినెట్ నిర్ణయం తక్షణ జీవో రూపంలో బయటకు రావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సమాచార శాఖ అక్రిడేషన్ కమిటీని వెంటనే పునరుద్ధరించాలి. అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా జర్నలిస్టు పత్రికలు ఇచ్చే ఐడెంటి కార్డును ప్రామాణికంగా తీసుకొని అర్హులైన వారందరికీ ఇళ్లపట్టాలు కేటాయించాలని ఎపిజెఫ్ డిమాండ్ చేస్తుందని, అవసరం ఐతే పోరాటం చేస్తుందన్నారు. ఏడాదిలోపే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణాల ప్రక్రియ ప్రారంభించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ ఫోరమ్ డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఎటువంటి ఆంక్షలు లేకుండా హెల్త్ కార్డులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయాలని కోరారు. జర్నలిస్టులకు యాక్సిడెంట్ పాలసీ గత ప్రభుత్వ నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.

కోవిడ్ సమయంలో మరణించిన జర్నలిస్టులకు పరిహారం గత ప్రభుత్వాలు ప్రకటనలు చేసాయి కానీ అందించలేదని, పరిహారాన్ని తక్షణమే అందించాలని జర్నలిస్ట్ ఫోరం డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియపరచడంలో ప్రభుత్వానికి మద్దతుగా జర్నలిస్టు ఫోరం పాత్ర కూడా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అభివృద్ధిని, రావాల్సిన నిధులను అడ్డుకునేందుకు కొంతమంది చేస్తున్న కుటీల ప్రయత్నాల గురించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు

**రాష్ట్ర అడహక్ కమిటీని ఏర్పాటు.**

గౌరవ అధ్యక్షులుగా కృష్ణాంజనేయులు, జనరల్ సెక్రటరీగా మారెళ్ళ వంశీ కృష్ణ, అలాగే అన్నవరపు బ్రహ్మయ్య, అధ్యక్షులుగా పి శివరాజేష్ ట్రెజరర్ గా కె గాంధీ బాబు, వైస్ ప్రెసిడెంట్ గా జోగి నాయుడు ( శ్రీకాకుళం), పి రమేష్ బాబు (విజయవాడ), సోమేశ్వరరావు( మచిలీపట్నం), హరిబాబు( తిరుపతి), గోపి (గుంటూరు), మాదాల. గోపి, సెక్రెటరీస్ గా సూర్య నాయక్ (గుంటూరు), పి ఈశ్వర్ (విశాఖపట్నం), వైవి రమణ( విజయవాడ), రామకృష్ణ (కర్నూలు), జి మురళి మోహన్ ( విజయవాడ), జాయింట్ సెక్రెటరీగా ఎస్ శ్రీనివాసులు (నెల్లూరు), ఏపీజేఎఫ్ ఎలెక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు అనిల్ (గుంటూరు) , సెక్రటరీ శ్రీనాథ్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ గా పసుపులేటి చైతన్య తదితరులు ఎన్నికైనట్లు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రకటించారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని చెప్పారు. ఇక్కడ శానిటేషన్ పై సంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని ముఖ్యమైన విభాగాలకు సంబంధించిన వైద్యుల కొరత ఉందని త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. ఆసుపత్రిలో కొన్ని ఎక్విప్మెంట్స్ కూడా ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.

**వైద్యశాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి పెమ్మసాని**

పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెనాలి వైద్యశాలను కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం ప్రారంభించారు. స్థానిక గంగానమ్మపేటలో ఏర్పాటు చేసిన తెనాలి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి పెమ్మసాని చంద్ర శేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిలుగా పాల్గున్నారు. హైద్రాబాద్, విజయవాడ, గుంటూరు తరువాత తెనాలిలో వైద్య సదుపాయ సేవలు విస్తృతం అవుతున్న తరుణంలో తెనాలి వైద్యశాలను ప్రారంభించడం ముదావహమని మంత్రి పెమ్మసాని అన్నారు. అత్యాధునిక హంగులు, అధునాతన వైద్య పరికరాలతో ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి అన్నట్లు వ్యాధి రాక ముందు చికిత్స పొందడం ఎంత ముఖ్యమో అనారోగ్య బారిన పడిన రోగులు ప్రాథమిక చికిత్స పొందడం అంతే ముఖ్యమని అన్నారు. ఈ తరుణంలో తెనాలి వైద్యశాలను పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్ మధుబాబు, డాక్టర్ అలపర్తి శిల్పను అభినందించారు.

**రూ. 27 కోట్లతో రైల్వే స్టేషన్ అభివృద్ధి : కేంద్ర మంత్రి పెమ్మసాని**

తెనాలి రైల్వే స్టేషన్ ను కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లు ఆదివారం పరిశీలించారు. అమృత్ పథకం కింద రూ. 27 కోట్లతో జరుగుతున్న రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి పరిశీలించిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రైల్వే స్టేషనులో సదుపాయాలపై ప్రయాణికుల వద్దకు వెళ్ళి అడిగి తెలుసుకున్నారు. సదుపాయాలు ఎలా ఉన్నాయంటూ ఆరా తీశారు. రైల్వే పనులను అందరూ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్లాలని అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ అమృత్ పథకంలో భాగంగా దేశం మొత్తం రైల్వే స్టేషన్లను విమానాశ్రయాలకు దీటుగా తీర్చిదిద్దాలని దేశ ప్రధాని మోడీ సంకల్పం అని అన్నారు. రైల్వే స్టేషన్ లో రూ. 27 కోట్లతో చేపట్టిన పనులు 60 శాతం పూర్తి అయ్యాయన్నారు. మొదటి ఫేస్ పనులను డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. రైల్వే స్టేషన్ పరిధిలో వెహికల్స్ పార్కింగ్ సమస్య తమ దృష్టికి తీసుకువచ్చారని సమస్యను పరిశీలిస్తామన్నారు. తెనాలి రైల్వే స్టేషన్ లో కొన్ని రైళ్లను ఆపాలని తన దృష్టికి తెచ్చారనీ అన్నారు. రైల్వే స్టేషన్లో పనులను మరో రెండు మూడు నెలల్లో పరిశీలనకు వస్తానన్నారు. మొదటి ఫేస్ పూర్తయిన తర్వాత రెండో ఫేస్ పనులను ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్తామని డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

# అనధికార లే-ఔట్ల క్రమబద్ధీకరణకు 30 రోజులే గడువు

**(మొదటి పేజీ తరువాయి)**

వినుకొండలో 10 లే-ఔట్లు (38.80 ఎకరాలు), పిడుగురాళ్లలో 8 లే-ఔట్లు (46.30 ఎకరాలు), మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో 9 లే-ఔట్లు (49.92 ఎకరాలు), సత్తనపల్లి మున్సిపాలిటీ పరిధిలో 15 లే-ఔట్లు (31.27 ఎకరాలు), దాచేపల్లిలో 10 లే-ఔట్లు (21.85 ఎకరాలు), గురజాల లో 3 లే-ఔట్లు (17.87 ఎకరాలు) ఉన్నాయి. ఈ గణాంకాల ప్రకారం పల్నాడు జిల్లాలో మొత్తం 127 అనధికార లేఔట్లు 248.31 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి. ఈ లే-ఔట్లలో సుమారు 15,000 నుండి 20,000 ప్లాట్లు ఉండవచ్చని అంచనా ఉంది. నరసరావుపేట, మాచర్ల, పిడుగురాళ్లలో అధిక విస్తీర్ణం కలిగిన లే-ఔట్లు ఉన్నాయి, అయితే చిలకలూరిపేటలో తక్కువ విస్తీర్ణం కలిగిన లేఔట్లు ఉన్నప్పటికీ అవి సంఖ్యాపరంగా గణనీయంగా ఉన్నాయి.

**ఎల్ఆర్ఎస్ నిబంధనలు**

2025 ఫిబ్రవరి 8న జారీ చేసిన జీ.ఓ. నెం. 30 ప్రకారం, ఈ స్కీం కింద దరఖాస్తు చేసుకోవడానికి కొన్ని కీలక నిబంధనలు ఉన్నాయి. 2019 అక్టోబర్ 15 లేదా అంతకు ముందు నమోదైన సేల్ డీడ్ ఉన్న ప్లాట్లు మాత్రమే అర్హత కల్గి ఉన్నాయి. 150 చదరపు గజాల వరకు ఉచిత క్రమబద్ధీకరణ. అంతకు మించిన ప్లాట్లకు ఆస్తి విలువ ఆధారంగా ఛార్జీలు విధిస్తారు. 450 చదరపు గజాలకు మించిన ఆస్తులకు ఐదు రెట్లు రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలవారీ ఆదాయం రూ.10,000, పట్టణ ప్రాంతాల్లో రూ.14,000 దాటకూడదనే మరో నిబంధన ఉంది. పల్నాడు జిల్లాలో అనధికార లేఔట్ల సమస్య గణనీయంగా ఉంది, ముఖ్యంగా నరసరావుపేట (55 లేఔట్లు), మాచర్ల (49.92 ఎకరాలు), మరియు పిడుగురాళ్ల (46.30 ఎకరాలు) ప్రాంతాల్లో. వేగంగా విస్తరిస్తున్న పట్టణీకరణ, వాణిజ్య కార్యకలాపాలు ఈ సమస్యను మరింత తీవ్రతరం చేశాయి. స్థానిక మున్సిపాలిటీలు ఈ స్కీంను సమర్థవంతంగా అమలు చేయడానికి సిబ్బంది మరియు సాంకేతిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాల్సి ఉంది. ప్రభుత్వం ఈ స్కీంను చివరి అవకాశంగా పేర్కొంటూ, ఆస్తి యజమానులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. మీసేవా కేంద్రాలు, విలేజ్/వార్డ్ సెక్రటేరియట్‌లలో సహాయం అందుబాటులో ఉంది. క్రమబద్ధీకరణ జరిగిన ప్లాట్లు చట్టబద్ధ గుర్తింపు పొందడమే కాకుండా, పట్టణాభివృద్ధి ప్రణాళికల్లో భాగమవుతాయి.

## టీడీపీలో చేరిన వైసీపీ నేత షరీఫ్

- **మరో వంద మంది కార్యకర్తలు కూడా..**
- **పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు నగరంలో అభివృద్ధికి సరికొత్త నిర్వచనం చెప్పామని, అందుకే ప్రతిపక్ష ఇతర పార్టీల నాయకులు సైతం తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఆదివారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో వైఎస్ఆర్ సీపీకి చెందిన ఒకటో వార్డు నాయకులు సయ్యద్ షరీఫ్ తోపాటు వంద మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే నసీర్ తెలుగుదేశం కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సయ్యద్ షరీఫ్ మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో వైఎస్ఆర్ సీపీలో ఉన్నప్పటికీ తమ ప్రాంతంలో తట్ట మట్టి కూడా పడలేదని తెలిపారు. కేవలం ఏడాది కాలంలోనే ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని, సీఎం చంద్రబాబు నాయుడు విజనరీతో రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చూసి వైఎస్ఆర్ సీపీ నాయకులు సైతం ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్లు సయ్యద్ అన్వర్, కోటా పిచ్చిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు మువ్వ శైలజ, జాబి ఖాన్, షేక్ నజీర్, సుభాని, మల్లారెడ్డి, షంషీర్, ఆళ్ళ వేణుగోపాల్, సిరాజ్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యలో లోపాలు..!

**(మొదటి పేజీ తరువాయి)**

జిల్లాలో 8,000 దరఖాస్తులకు 3,000 సీట్లు కేటాయించబడ్డాయి. గుంటూరు జిల్లాలో 320 ప్రైవేటు అన్‌ఎయిడెడ్ స్కూళ్లు, పల్నాడులో 180 స్కూళ్లు ఈ చట్టం కింద నమోదు చేయబడ్డాయి, కానీ 15శాతం స్కూళ్లు మాత్రమే పూర్తి స్థాయిలో 25శాతం సీట్లను కేటాయించాయి. 2024-25లో గుంటూరులో 300 మంది తల్లిదండ్రులు లాటరీ అవకతవకలు, ఫీజు వసూళ్లపై జిల్లా విద్యాశాఖకు ఫిర్యాదు చేశారు. పల్నాడులో 150 ఫిర్యాదులు నమోదయ్యాయి, వీటిలో 60శాతం ఫీజు సంబంధిత సమస్యలు ఉన్నాయి.

**1వ తరగతి నిబంధన సడలించాలి**

ఈ చట్టం ప్రకారం విద్యార్థులు 1వ తరగతిలోనే దరఖాస్తు చేయాలనే నిబంధన పలు సమస్యలను సృష్టిస్తోంది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అనేక కుటుంబాలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ చట్టం గురించి 1వ తరగతి సమయంలో తెలుసుకోలేరు. ఫలితంగా 3వ లేదా 4వ తరగతిలో అవకాశం కోసం దరఖాస్తు చేయలేక పోతున్నారు. 2024-25లో గుంటూరు జిల్లాలో 25శాతం దరఖాస్తులు, పల్నాడులో 20శాతం దరఖాస్తులు 1వ తరగతి తప్ప ఇతర తరగతులకు వచ్చి తిరస్కరించబడ్డాయి. గుంటూరులోని 50 స్కూళ్లలో 2వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఖాళీ సీట్లు ఉన్నప్పటికీ చట్టం నిబంధన వల్ల ఈ సీట్లను బలహీన వర్గాల విద్యార్థులకు కేటాయించ లేకపోతున్నారు.

**విద్యా సమానత్వం**

1వ తరగతి నిబంధన వల్ల అర్హులైన అనేక మంది విద్యార్థులు అవకాశాలను కోల్పోతున్నారు, ఇది చట్టం యొక్క సమానత్వ లక్ష్యానికి విరుద్ధం. చట్టాన్ని సవరించి 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రతి తరగతికి దరఖాస్తు చేసు కునే అవకాశం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. .ఇది గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఎక్కువ మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తుంది.

**లాటరీ విధానంపై సందేహాలు**

లాటరీ విధానం ఆన్‌లైన్‌లో పారదర్శకంగా నిర్వహించబడుతుందని ప్రభుత్వం చెప్పినప్పటికీ, సమస్యలు కొనసాగుతున్నాయి. 2024-25లో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు స్కూళ్లు రీయింబర్స్‌మెంట్ జాప్యం కారణంగా విద్యాహక్కు చట్టం ద్వారా ఎంపికైన విద్యార్థుల నుంచి రూ.25,000-రూ.30,000 ఫీజులు వసూలు చేశాయనే విమర్శలు వచ్చాయి. గుంటూరులో 20 స్కూళ్లు, పల్నాడులో 12 స్కూళ్లు ఈ విధంగా ఫీజు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయని ప్రచారం ఉంది. ఆన్‌లైన్ విధానం అమలవుతున్నప్పటికీ ఆడిట్ ప్రక్రియలు స్పష్టంగా లేవు. 2025-26 కోసం కొత్త కమిటీ ఏర్పాటైనప్పటికీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తం చెల్లింపు విధానంపై స్పష్టత లేదు. లాటరీలో సీటు దక్కని విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 2024-25లో 1.2 లక్షల దరఖాస్తులకు 55,000 సీట్లు మాత్రమే కేటాయించబడ్డాయి, అంటే సగం మంది విద్యార్థులు అవకాశం కోల్పోయారు. గుంటూరు జిల్లాలో 7,300 మంది విద్యార్థులు లాటరీలో ఎంపిక కాలేదు, వీరు ప్రభుత్వ స్కూళ్లలో చేరవలసి వచ్చింది. పల్నాడులో 5,000 మంది విద్యార్థులు ఎంపిక కాక, ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో తల్లిదండ్రులు నిరాశకు గురయ్యారు. విద్యాహక్కు చట్టం పల్నాడు జిల్లాల్లో బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే గొప్ప అవకాశం. అయితే 1వ తరగతి నిబంధన, ఫీజు రీయింబర్స్‌మెంట్ జాప్యం, లాటరీ అస్పష్టత, మరియు ఎంపిక కాని విద్యార్థులకు ప్రత్యామ్నాయ లేమి ఈ లక్ష్యాలను సవాలు చేస్తున్నాయి. 1వ తరగతి నిబంధన సవరణ, పారదర్శక లాటరీ, మరియు సకాలంలో రీయింబర్స్‌మెంట్ ద్వారా చట్టం యొక్క స్ఫూర్తిని సాకారం చేసే అవకాశం ఉంది . ప్రభుత్వం, స్కూళ్లు, సమాజం కలిసి పనిచేస్తేనే ఈ చట్టం సామాజిక న్యాయాన్ని సాధించగలుగుతుంది.

## ఘనంగా జిల్లా కాప్స్ రాక్స్ కోఆర్డినేటర్ యర్రం శెట్టి మల్లికార్జున రావు జన్మదిన వేడుకలు



**నకరికల్లు మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కాప్స్ రాక్స్ కోఆర్డినేటర్ నకరికల్లుకు చెందిన యర్రంశెట్టి మల్లి (ఎయిర్ టెల్) జన్మదిన వేడుకల్లో ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ సింగ రాజు సాయి కృష్ణ మాట్లాడుతూ మాకు ఎంతో ఆత్మీయులు అయినా మల్లి ఆయన జన్మదిన వేడుకలు పాల్గొనటం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు రానున్న రోజుల్లో ఈయన ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు అధిరోంచాలని ఆయన అన్నారు అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జవాజి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ అందరికీ సుపరిచితుడు అందరిలో కలిసిమెలిసి ఉండే అందరిని ఎంతో ప్రేమగా పలకరించే వ్యక్తి మల్లి ఆయన జన్మదిన వేడుకలు ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ సెక్రటరీ వీరవల్లి వంశీ, ముస్లిం చైతన్య వేదిక నాయకులు మాదల నాగూర్ మరియు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**– అరండల్ పేట సిఐ కె ఆరోగ్య రాజు**



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఆదివారం సిఐ కే ఆరోగ్య రాజు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు ప్రతి ఒక్కరు పోలీస్ స్టేషన్కువచ్చి రికార్డులో సంతకం చేసి కనిపించి వెళ్లాలని సీఐ పేర్కొన్నారు. అనంతరం రౌడీ షీటర్లు దుశ్చర్యలకు పాల్పడినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రౌడీ షీటర్లను హెచ్చరించారు. రౌడీ షీటర్ల కదలికలను పోలీసులు గమనిస్తుంటామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటన పాల్ప డిన సహించేది లేదన్నారు. అలాగే రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉన్నవారిని గుర్తించి జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి వారిపైన ఉన్నటువంటి రౌడీ షీట్ ను తొలగించేందుకు తగు చర్యలు తీసుకుంటామని దీనిని గుర్తుపెట్టుకుని ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని అరండల పేట సిఐ కే ఆరోగ్య రాజు తెలిపారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో క్రీడ పోటీలు




**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో విజయవాడ జోన్ శిశుమందిర్ పాంశాలల క్రీడాపోటీలు గత 3 రోజులుగా జరిగాయి. సుమారు 300 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు ఈ క్రీడా పోటీలలో పాల్గొన్నారు. ఈ రోజు జరిగిన ముగింపు కార్యక్రమము మాజీ మున్సిపల్ చైర్మన్ కొల్లిపర కాశీ విశ్వనాథం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైనది. ముఖ్య అతిథిగా సెంట్రల్ జీఎస్టి ఇన్స్పెక్టర్ వనమా హర్షసాయి మాట్లాడుతూ పిల్లలలో మానసిక ఉల్లాసానికి ఉన్నతస్థాయిలో ఎదగడానికి క్రీడలు దోహ దపడతాయని తెలిపారు. విద్యాభారతి రాష్ట్ర కార్యదర్శి జెపిఎస్ శాస్త్రి, విజయవాడ జోన్ కార్యదర్శి కొసనం జగదీష్ పాఠశాల కార్యదర్శి చలువాది చిన సత్యనారాయణ, ప్రధానా చార్యులు ధనలక్ష్మి, శారీరక్ ప్రముఖ్ పెద్దన్న, ఖేల్ కూద్ ప్రముఖ్ రాము మరియు కమిటీ సభ్యులు కాపుగంటి రత్తయ్య, శరత్ కుమార్, హరికుమార్, శాంతిగార్లు, వివిధ పాఠశా లల ఆచార్యులు, క్రీడలలో పాల్గొన్న విద్యార్థులు పాల్గొన్నారు. ఆటల పోటీల నిర్వహణలో ప్రముఖ పాత్ర వహించిన పి. డి దాసరి కోటేశ్వరావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన క్రీడా ఉపాధ్యాయులను సత్కరించి, విజేతలకు మెడల్స్, ధ్రువపత్రాలు బహుకరిం చారు. పాఠశాల అధ్యక్షులు దేవరశెట్టి రవికుమార్ గారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది.



# అమరావతి రాజధాని రైతులు నష్టపోవడానికి సిద్ధంగా లేరు

**– జె. కె. ఆర్. ఆధ్వర్యంలో 43వ రోజుకు చేరిన రిలే నిరసన దీక్ష**




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** తాడికొండ నియోజకవర్గం పరిధిలోని నిడుముక్కల గ్రామంలో జెకెఆర్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా గత 43రోజుల నుంచి ఎండనక వానక లెక్కచేయకుండా రిలే నిరసన దీక్ష కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా జెకెఆర్ మాట్లాడుతూ భూ సమీకరణ పేరిట అమరావతి రాజధాని రైతులను నమ్మించి, మభ్యపెట్టి లేనిపోని ఆశలు కల్పించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు 40 సంవత్సరాల నుంచి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఏనాడూ ఆయన ప్రజలకు మంచి చేసింది లేదని దుయ్యబట్టారు. అప్పనంగా రైతుల భూములు ఆక్రమించి ఆన్లైన్లో రియల్ ఎస్టేట్ పేరిట వ్యాపారం చేయడం సమంజసం కాదని ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు నిడుముక్కల గ్రామంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అన్నారు. ల్యాండ్ పూలింగ్ పేరిట వారు ఇచ్చే ఎకరం భూమిలోనే పావు ఎకరం (25 సెంట్లు) భూమి అభివృద్ధి చేసి తిరిగి ఇస్తానని పదేళ్ల క్రితం తీసుకున్న భూములు నేటికీ అభివృద్ధి చేయకపోవడం ఆయన మోసపూరిత విధానాలకు నిదర్శనం అని జంజనం కోటేశ్వరరావు అన్నారు. భూ సమీకరణ కోసం రైతుల అందజేసిన భూమిలో రైతులకు కేటాయించిన 25 సెంట్లు మినహాయించి మిగిలిన 75 సెంట్లు భూమిని ప్రభుత్వం చేజిక్కించుకొని అభివృద్ధి పేరిట పలు వ్యాపార సంస్థలకు కట్టబెట్టిన నేటికీ అనుకున్న లక్ష్యాలు నెరవేర్చలేదని ఇప్పటికైనా సీఎం చంద్రబాబు నాయుడు మోసపూరిత వాగ్దానాలు కట్టబెట్టి మొదటి విడతలో ల్యాండ్ పోలింగ్ పేరిట తీసుకున్న భూములను వెనక్కి ఇవ్వాలని మీడియా సమావేశం ద్వారా ఏర్పాటు చేసి ఎవరెవరికి కట్టబెట్టారు లెక్క తేల్చి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రెండవ ల్యాండ్ పూలింగ్ లో రైతుల వద్ద నుండి భూములు తీసుకోవాలనే ఆలోచనలను విరమించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి విజ్ఞప్తి చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పులింగ్ పేరిట రైతుల భూములు కోల్పోవడానికి సిద్ధంగా లేరని జె కె ఆర్ స్పష్టం చేశారు. గతంలో కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలు రాష్ట్ర ప్రజలకు ఆయన చేసింది ఏమీలేదని అన్నారు. అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు పేర్లు చెప్పి ప్రజలను మోసం చేశారని, ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రజలు, రైతుల గురించి ఆలోచించే పార్టీ లేదన్నారు. ఇప్పటికైనా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన తప్పును తెలుసుకొని సరిదిద్దుకుంటే మంచిదని హితో పలికారు. ప్రభుత్వం తలపెట్టిన ల్యాండ్ పూలింగ్ విధానాలను వ్యతిరేకంగా తాడికొండ మండలంలోని నిడుముక్కల గ్రామంలో ప్రారంభించిన రిలే నిరసన దీక్షలు 43 వ రోజుకు చేరుకున్నట్లుగా ఆయన తెలిపారు. రాజధాని రైతులు రిలే నిరసన దీక్షకు మద్దతు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజధానికి అమరావతి అని పేరు పెట్టినందుకు అమరావతిలో ఉన్న పరమశివుడు మూడో కన్ను తెరిచి చూడగా వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మూడు రాజధానులు అని మభ్యపెట్టినందుకు ఆ పరమశివుడి క్రోధానికి గురై 11 నెంబర్ల వద్ద ఆగిపోయారు అని తెలియజేశారు. ఇదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల్యాండ్ పుల్లింగ్ పేరుతో రైతులను మోసం చేస్తే ఆ పరమశివుడి ఆగ్రహానికి గురికావడం తథ్యం అన్నారు.

# తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముక



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేస్తున్నందున చేనేత కుటుంబాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశాయి. ముఖ్యమంత్రి, కూటమి ప్రభుత్వానికి భారీ చేనేత చీరతో ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియజేస్తూ 48వ డివిజన్ రెడ్డిపాలెం ఆంజనేయ కాలనీ నందు జరిగిన కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. హామీలు నెరవేర్చిన చంద్రబాబు నాయుడు కి పాలాభిషేకం చేసి అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముకని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు పార్టీ పెట్టిన తర్వాతే బీసీలకు బడుగు బలహీన వర్గాల వారికి రాజకీయ చైతన్యం లభించిందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బీసీల అభ్యున్నతికి పాటుపడుతున్నారని దానిలో భాగంగా చేనేత చేతివృత్తుల వారు యాంత్రిక కరణ తరువాత పూర్తిగా ఆందోళన పరిస్థితులలో చేనేత కార్మికులు ఉన్నారని వారి నైపుణ్యం వారి కుటుంబ పోషణ కూడా చేసుకోలేని పరిస్థితిలో మరల వారికి పునర్ వైభవం తెచ్చే విధంగా వారికి ప్రోత్సాహాలు అందజేయడం వారిని మరల నైపుణ్య అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవడంతో మరల చేనేతలకు శుభపరిణామమని కొనియాడారు. అందులో భాగంగానే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్, నేతన్నకు పెన్షన్లలో నాలుగు వేల రూపాయల పెన్షన్, సంవత్సరానికి 25 వేల రూపాయలు నేతన్నకు భరోసా, నేతన్నకు పొదుపునిది ఏర్పాటు చేయటం, నేతన్నలకు ఐదు శాతం జీఎస్టీ రియంబర్స్ చేయటం జరిగినదని అన్నారు. ఈ అవకాశాన్ని చేనేత సోదరులు కార్మికులందరూ కూడా వినియోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రతిపాడు నియోజకవర్గ పరిశీలకులు భీమినేని వందనాదేవి, బిజెపి కోఆర్డినేటర్ కన్నా రవి దేవరాజు, రాష్ట్ర తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ గింజపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి శ్రీనివాసరావు, రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇమ్మడి లీలామల్లేశ్వరరావు, ఐ టి డి పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంచమర్తి శేషు, జిల్లా టిడిపి అధ్యక్షులు కల్లూరి అవినాష్, కార్పొరేటర్ నూకవరపు బాలాజీ, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి ఇత్తడి రతన్కుమారి, మాజీ కార్పొరేటర్ గోళ్ల ప్రభాకర్, యూనిట్ ఇన్చార్జి ఏనుగ శ్రీనివాసరావు, ఎర్రంశెట్టి రాజేష్, చెరుకుపల్లి నాగరాజు, పివిఎల్ ఆచారి, మాజీ సర్పంచ్ బుజ్జి, సొంగ శివ నారాయణ, వేల్పుల సుబ్బారావు, దేవ భక్తుని శ్రీనివాసరావు, జంపని నాగేశ్వరరావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, గోరంట్ల సొసైటీ ప్రెసిడెంట్ ఘంటసాల సోమశేఖర్, , ధనలక్ష్మి, మరియు మండల తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ మరియు బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ పార్టీల అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో నేర నియంత్రణకు కార్డెన్ అండ్ సెర్చ్



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేర నియంత్రణ లక్ష్యంగా సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్కరాజుగార్లపాడు గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టారు. సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి, ప్రజలకు భరోసా కల్పించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. సత్తెనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎం. హనుమంతరావు మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా గ్రామంలో సమస్యాత్మక గొడవలు జరుగుతున్న నేపథ్యంలో, రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, పాత కేసుల్లో నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఇళ్లు, పరిసర ప్రాంతాలు, పశువుల పాకలు, గడ్డివాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 37 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, 1 కత్తి, 1 బరిసె, 3 గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమ మద్యం వ్యాపారంలో జోలికి వెళితే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రజలతో సమావేశాలు నిర్వహించి, ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామంలోని విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సత్ప్రవర్తనతో మెలగాలని పాత కేసుల్లో నిందితులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి డిఎస్పీ ఎం. హనుమంతరావు, సత్తెనపల్లి రూరల్ సీఐ కిరణ్, పెదకూరపాడు సీఐ సురేష్, అచ్చంపేట సీఐ, 5 ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది సహా 70 మంది పాల్గొన్నారు. అదే విధంగా, కుంకలగుంటలో జరిగిన సమాన కార్యక్రమంలో కూడా పోలీసులు ఇదే తీరుగా తనిఖీలు నిర్వహించారు. ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని, సమాజంలో శాంతి, సురక్షిత వాతావరణం కోసం ప్రజల సహకారం కీలకమని ఎస్పీ కంచి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# బీసీల భీముడు ఉద్యమ యోధుడు పుంజాల

**– యువ నేతలకు మార్గం చూపిన అగ్రనేత**
**– రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్**





**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** దేశంలో బీసీల అభ్యున్నతికి కృషి చేసిన యోధుడు స్వర్గీయ పుంజాల శివశంకర్ అని రాష్ట్ర కాపు జేఏసి అధ్యక్షులు చందు జనార్ధన్ కొనియాడారు. పుంజాల శివశంకర్ 96వ, జయంతి వేడుకలు ఆదివారం విజయవాడలో గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో చందు జనార్ధన్, కొలనుకొండ శివాజీల ఆధ్వర్యంలో నిర్వహించారు. బీసీ నేత కొలను కొండ శివాజీ అధ్యక్షత వహించగా కాపు జే ఏ సి అధ్యక్షులు చందు జనార్ధన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వంగవీటి మోహనరంగా ఉద్యమ పోరాటంలో వారికి పూర్తి స్థాయి మద్దతు తెలిపి వెనుక నిలిచిన మహెూన్నతుడు పుంజాల శివశంకర్ అని కొనియాడారు. స్వయం కృషితో ఎదిగి న్యాయవాదిగా న్యాయమూర్తిగా, కేంద్ర మంత్రిగా,గవర్నర్ గా సేవలందించి కార్యకర్తలను అగ్రస్థాయికి పెంచి నేటి వేదిక మీద ఉన్న నాయకులకు రహదారి చూపించిన యోధులు శివశంకర్ అని తెలిపారు . నాయకులంతా కలిసి పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి సీనియర్ శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ తాను శాసన సభ్యుడుగా ఉండటానికి గల కారణం పుంజాల శివశంకర్ అన్నారు. 1989 లో నాకు వచ్చిన బీ ఫామ్ మారితే తిరిగి రాజీవ్ గాంధీచే నేరుగా బీ ఫామ్ ఇప్పించిన నాయకులు శివ శంకర్ అని స్మరించుకున్నారు. జాతీయ స్థాయి నాయకత్వంలో ఉన్న కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహించిన ఘనత ఆయనదేనని కొనియాడారు. సెంట్రల్ శాసన సభ్యులు బొండా ఉమ మాట్లాడుతూ తాను మొదటి సారిగా పుంజాల శివశంకర్ పేరు వంగవీటి మోహన రంగా వద్ద విన్నామని వారివెంట ఆయన కార్యాలయానికి, ఇంటికి తరచుగా వెళ్లే వాడినని గుర్తు చేశారు. వంగవీటి మోహనరంగాకు వెన్ను దన్నుగా నిలిచి మద్దతు తెలిపిన నాయకులు పుంజాల అని గుర్తు చేశారు. సీనియర్ శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ సామాన్య జీవితంతో ప్రారంభమై కష్టాలు చవి చూసిన ప్రదేశం లోనే కేంద్ర మంత్రిగా ఎదిగారని అన్నారు. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీకి కష్టాల్లో వెన్నంటి ఉండటమే కాకుండా న్యాయ పరమైన సలహాలు ఇవ్వడానికి పిలిపించుకున్నారని అన్నారు. ప్రధాన మంత్రి స్థానం మిస్ అయిన నాయకులు శివశంకర్ అని అన్నారు. జాతీయ స్థాయి రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారని, కాంగ్రెస్ రాజకీయాల్లో వారి స్థానం చెరగని ముద్ర అని కొనియాడారు. అనంతరం ఆయన చక్రపాణి ఆయనకి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. బీసీ సంఘ నాయకులు జి. గురునాథం కాపునాడు అధ్యక్షులు గళ్ళ. సుబ్రహ్మణ్యం,రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు చెన్నుపాటి శ్రీనివాస్ వేదిక పంచుకున్నారు. ఆకుల తిరుమలరావు వందన సమర్పణ చేయగా ఈ కార్యక్రమంలో ప్రముఖులు మా ఆర్ట్స్ బాబీ,చంటి,సుంకర సాంబశివరావు,వెలగ సురేష్,కొండేటి రాజేంద్ర,నరహరి శెట్టి నరసింహారావు,పోరుమామిళ్ల ఈశ్వర్,అడబాల సత్యనారాయణ,చలమల శెట్టి కోటేశ్వరరావు,బడిత శంకర్ చందు భావనారాయణ,తోట సాంబశివరావు, పెన్నేటి దామోదర్,కటకం ధర్మారావు,రామాయణపు సాంబయ్యలు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ ఖలీల్‌కు సన్మానం



**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :** పెదనందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన డైనింగ్ హాల్ నిర్మాణం లో ఒక్కరూపాయి కూడా ఆశించకుండా డైనింగ్ హాల్ నిర్మించిన కాంట్రాక్టర్ షేక్ ఖలీల్ ను నాట్స్ మాజీ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి మిత్ర బృందం సన్మానించారు. ఆదివారం మధ్యాహ్నం పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న నూతి బాపయ్య చౌదరి మిత్ర బృందం కాకుమాను నాగేశ్వరరావు, సుబ్బారావు మాట్లాడుతూ. 2022లో విద్యార్థులు క్రమశిక్షణ లేకుండా భోజనం చేస్తున్న వార్తను ఈ కార్యక్రమంలో నూతి సీతాదేవి, నూతి శ్రీను, మామిళ్లపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 21న కృష్ణ మాదిగ నరసరావుపేట రాక



**వినుకొండ మేజర్ న్యూస్ :** శనివారం సాయంత్రం 6.00 బాప్టిస్ట్ చర్చ్ ఆవరణలో గంటలకు ఎం ఈ ఎ నియోజకవర్గం సమావేశం వినుకొండలో ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశం కు ముఖ్య అతిధి గా విచ్చేసిన ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు గరికపాటి హిట్లర్ మాదిగ మాట్లాడుతూ ఈ నెల 21 న నరసరావు పేట లో జరుగు కృష్ణ మాదిగ రాక ను మాదిగ ఉద్యోగులు విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. అలాగే జాంభవ భవన నిర్మాణం లో మాదిగ ఉద్యోగులు విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఎం ఈ ఎఫ్ సభ్యత్వం నమోదు త్వరతగతిన పూర్తి చేయాలి. సమావేశం లో ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందోలు నాగవాణి, జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీ మాచర్ల బుజ్జి మాదిగ , బాప్టిస్ట్ చర్చ్ సెక్రటరీ గద్దల ఆశీ వర ప్రసాద్, నవీన్, ఆదాము తదితరరు లు పాల్గొన్నారు.

## ఘనంగా ది కాకతీయ సొసైటీ సర్వసభ్య సమావేశం

**– ఆకట్టుకున్న నాటక ప్రదర్శన**




**తెనాలి, మేజర్ న్యూస్ :** ది కాకతీయలో కో అపరేటివ్ సొసైటీ లిమిటెడ్ తెనాలి సర్వసభ్య సమావేశం ఆదివారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సొసైటీ ఛైర్మెన్ డిఎల్ కాంతారావు అధ్యక్షత వహించారు. సమావేశంలో సొసైటీ సిఈవో ఝాన్సీ ఎజెండా ప్రవేశపెట్టారు. అధ్యక్షులు కాంతారావు మాట్లాడుతూ త్వరలో చీరాలలో 12వ బ్రాంచ్ ప్రారంభించనున్నట్లు చెప్పారు. సొసైటీ అంచెలంచెలుగా అభివృద్ధి చెందిన విధానాన్ని ఆయన వివరించారు. తొలుత సొసైటీ వ్యవస్థాపక ఛైర్మెన్ దావులూరి సోమశేఖరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉషోదయ నాట్య మండలి చెరుకుపల్లి వారు బాల నాగమ్మ నాటకం నుండి ఫకీరు, సంగు పాత్రలను అద్భుతంగా ప్రదర్శించారు. నంది అవార్డు గ్రహీత మొగలిపువ్వు వేంకట సుబ్బయ్య మాయల ఫకీరుగా, భారత కళారత్న డాక్టర్ రత్నశ్రీ సంగు పాత్రలలో. అటుంచి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. సమావేశంలో సొసైటీ వైస్ ఛైర్మెన్ గ్రంధి చంద్రమౌళేశ్వరరావు, డైరెక్టర్లు షేక్ ఖలీల్, వేదాంతం సుబ్రహ్మణ్య శాస్త్రి, కఠారి వాసుదేవరావు, దావులూరి చక్రధర చౌదరి, పీఎస్ఆర్ బ్రహ్మచారులు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



## నేడు జీఎంసీ ఆధ్వర్యంలో అజాది ర్యాలీ

**– 15 వరకు జీఎంసీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు**




**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** హర్ ఘర్ తిరంగా ప్రచారంలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వం–కు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, జిఎంసి ఉద్యోగులు, సచివాలయ కార్యదర్శులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో మెగా ర్యాలీ జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ ఆదేశాల మేరకు, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆజాదీ అమృతోత్సవాల్లో భాగంగా ఈ నెల 15 వరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు రంగోలి, వ్యాస రచన, వక్తృత్వం, పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా సోమవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నామని, నగర ప్రజలు కూడా ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**ప్రత్తిపాడు: మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు ప్రత్తిపాడు కమ్మ సంఘం సభ్యులు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రత్తిపాడు గ్రామానికి చెందిన రెడ్డి గణేష్, దినేష్ అనే యువకులు మిట్టపల్లి కాలేజీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమనిప్రతిపాడు గ్రామ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కాకాని సురేష్ అన్నారు. ఒకే కుటుంబంలో ఇద్దరు యువకులు మృతి చెందడం చాలా బాధాకరం అయితే చనిపోయిన ఆ కుటుంబానికి కొంత బాసటగా నిలవాలని తెలుగు యువత చిన్నం శ్రీకాంత్ నూతలపాటి త్రిలోక్ నాధ్ చౌదరి పదో వార్డ్ మెంబర్ మల్లం పరమేశ్వరరావు వారి కుటుంబ సభ్యులకు లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. చనిపోయిన వారి పిల్లల తిరిగి తీసుకురాలేము కానీ చేతికి అందించిన యువకులు చనిపోవడం చాలా బాధాకరం అందుకు ప్రత్తిపాడు గ్రామానికి చెందిన కమ్మ సంఘం వారు లక్ష యాభై వేల రూపాయలు సమకూర్చి ఆ కుటుంబానికి ఈరోజు అందజేయడం వారికి భరోసా కల్పించడం కొంత మేరకు ధైర్యం కల్పించినట్లవుతుందని సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## కోలాహలంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పెదకాకాని మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకాకానిలోని ఎన్టీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000, 2001 వ విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 ఏళ్ల తర్వాత అందరూ ఒక్కచోట కలిసి ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఒకరినొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆ సంవత్సరం పూర్వ విద్యార్థులు వంశీ నవీన్ కుమార్ పరమేశ్వరరావు జాస్మిన్ ప్రమోద్ రవి సురేష్ కుమార్ శంభునాథ్ రవీంద్రబాబు మురళీలు ఒక కమిటీగా ఏర్పడి వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో నాటి గురువులు ఎం వి సుబ్బారావు ఇంద్రావతి విజయకుమార్ భట్టాచారి సూర్యనారాయణ ప్రసాద్ రావు బాలకృష్ణ బాల సౌరి సుశీల సుశీల విమలాదేవి మీనా దేవి మంజుల విజయలక్ష్మి మేరీ క్రిస్టియానా కుసుమ భవానినీ పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం గురువులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యను ప్రణాళిక బద్ధంగా నేర్చుకోవడంతోపాటు క్రమశిక్షణ కూడా అలవర్చుకోవడం వల్ల నాటి విద్యార్థులు నేడు సమాజంలో మంచి పౌరులుగా ఎదిగారని పేర్కొన్నారు విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ తాము స్ఫూర్తి పొందిన ఉపాధ్యాయుల గురించి ఒకరి తర్వాత ఒకరు చెప్పుకొని గురువుల ఆశీస్సులు అందుకున్నారు.



## హలోమాల చలోఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ



**మాచర్ల మేజర్ న్యూస్ :** మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్ గారి అధ్యక్షతన.... జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు మాచర్ల మండలం విజయపురిసౌత్ హరిత రిసార్ట్‌లో హలో మాల –చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈనెల 19 నుంచి 21 వరకు ఢిల్లీలో జరుగు కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా నున్న మాలలు అందరూ భారీగా తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు మాచర్ల నియోజకవర్గం ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు చింతమళ్ళ శ్రీనివాసరావు, స్థానిక మాల మహానాడు ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి విజయ్, ఉపాధ్యక్షుడు చింతమళ్ళ చెన్నయ్య, ట్రెజరర్ రుద్రపాటి ధనుంజయ్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కలుకూరి నాగేంద్రబాబు, సెక్రటరీ జక్కిఫ్రేమ్ కుమార్, గౌరవాధ్యక్షుడు చింతమళ్ళ యాకోబు, సంఘం పెద్దలు వేముల కొండలు, గొర్రెముచ్చు ఆంజనేయులు, మీసాల సాయిబాబా, బాబు, ఏసురత్నం, పలువురు పాల్గొన్నారు.

## పెదనందిపాడు పి ఏ సి ఎస్ చైర్మన్ గా వేణు



**పెదనందిపాడు: మేజర్ న్యూస్ :** పెదనందిపాడు పి ఏ సి ఎస్ చైర్మన్ గా కొప్పర్రు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు బత్తిని వేణు చైర్మన్‌గా నియమితులు అయ్యారు. డైరెక్టర్ లుగా పాలపర్రు గ్రామానికి నల్లూరి వెంకటేశ్వర్లు, పూసులూరు గ్రామానికి చెందిన కాంద్రు సత్యవతి లు నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మా నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు, శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులుకు, మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మహాలక్ష్మి అమ్మ వారి తిరుణాల మహోత్సవం

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండలం శ్రీరాంపురం తండా నందు మహాలక్ష్మి అమ్మవారి తిరునాళ్ల ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీ లేని పోరాటం చేయాలి

**– డీఎస్ ఎంఎం జాతీయ కార్యదర్శి వి. శ్రీనివాసరావు**




**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
దళితులు ఎదుర్కొంటున్న సామాజిక ఆర్థిక రాజకీయ సమస్యలపై కెవిపిఎస్ రాజీలేని పోరాటం చేయాలని డీఎస్ ఎంఎం జాతీయ కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం సాయంత్రం మంగళగిరి లోని టిప్పర్ల బజార్లో గల ముజఫర్ అహ్మద్ భవనంలో కెవిపిఎస్ గుంటూరు జిల్లా ఆరోవ మహాసభలో సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.. సామాజిక న్యాయం అంశంపై జరిగిన సెమినార్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. సెమినార్కు జె నవీన్ ప్రకాష్ అధ్యక్షత వహించారు. శ్రీనివాసరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినప్పటికీ దేశంలో నేటికీ దళితులకు, గిరిజనులకు స్వాతంత్రం రాలేదని అన్నారు. ఇప్పటికీ పేరున పిలిచే విధానం లేదని అన్నారు. గుంటూరు జిల్లా దళిత ఉద్యమానికి పెట్టని కోటని అన్నారు. స్వాతంత్రానికి పూర్వమే గుంటూరు జిల్లాలో అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిన ఘటనలు ఉన్నాయని అన్నారు. భారతదేశంలో జరుగుతున్న కుల వివక్షత పాటించే విధానాన్ని చూసి ప్రపంచ దేశాలు నవ్వుతున్నాయని అన్నారు. సమాజంలో భూస్వామి పెత్తనం ఉన్నంతవరకు కుల వివక్షత కొనసాగుతుందని అన్నారు. కెవిపిఎస్ ఏర్పడిన తర్వాత సమాజంలో జరుగుతున్న అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగిందని అన్నారు. ఆ పోరాటం ఫలితంగానే కొన్ని హక్కులు సాధించుకోవడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ , బిజెపి పరిపాలన చేస్తున్న రాష్ట్రాల్లో అసమానతలు, దళితులపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. దళిత కుక్కలు కూడా దాడులు గురవుతున్నాయని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ చట్టం ఉన్నప్పటికీ దళిత, గిరిజనులకు న్యాయం జరగడం లదని అన్నారు. ఈ చట్టంఅమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. న్యాయ వ్యవస్థలో కూడా న్యాయం జరగడం లేదని అన్నారు. చుండూరు జరిగిన దళితులపై దాడుల ఘటనపై శిక్షలు పడలేదని అన్నారు. దాడులు జరిగినప్పుడు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వారిపైనే కేసులు నమోదు చేస్తున్న సందర్భాలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయని అన్నారు. కొన్ని చోట్ల రాజీ పడకపోతే ఎదురు కేసులు పెడుతున్న సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో 20 సంవత్సరాల క్రితం జరిగిన ఘటనలో కూడా ఇంతవరకు శిక్షలు పడలేదని అన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులు పెండింగులు అనేక ఉన్నాయని అన్నారు. కులాలను, ఉప కులాల మధ్య పెత్తందారులు వివాదాలు పెట్టి చీల్చడం కూడా జరుగుతుందని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేసే పరిస్థితులు పాలకవర్గాలు లేవని విమర్శించారు. సామాజిక అసమాన తలపై కెవిపిఎస్ రాజీలేని పోరాడిన చేయాలని పిలుపునిచ్చారు. గిరిజన ప్రాంతాలలో ఆదానికి భూములను అప్పగించడానికి ఆదివాసి ప్రజలను గిరిజన ప్రాంతాల్లో మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల పవన్ కళ్యాణ్ వాళ్లకు మామిడికాయలు పంపించడం, ఇతర ఇతర కార్యక్రమాలు చేసి వారి మెప్పు పొందుతున్నట్టు నటించి ఆదివాసి గిరిజన ప్రజలను పవన్ కళ్యాణ్ మోసం చేస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు ఉచితంగా భూములను స్వాధీనం చేయడానికి వారు ఇలాంటి పని చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం పి4 పేరుతో బంగారు కుటుంబాలు చేస్తానని చెప్పడంలో అర్థం లేదని అన్నారు. ఆర్థికంగా వారిని అభివృద్ధి చేయాల్సింది పోయి దయాదక్షిణలపై ఎవరిపై ఆధారపడడం అలా చేయడం సబబు కాదని అన్నారు. పి4 పథకం చెత్త పథకం అని అన్నారు. బంగారు కుటుంబాలు అని చెబుతున్నారు గాని బంగారం తాళిబొట్టు కూడా ఇవ్వని స్థితిలో ఉన్నారని అన్నారు. దళితులు గిరిజనులు అభివృద్ధి చెందాలంటే ఆర్థికంగా చెందాలని అన్నారు. భూ దహం పేరుతో రాష్ట్రంలో అనేక రకాల భూములను కార్పొరేట్ కంపెనీలకు కారు సౌకగా రాష్ట్ర ప్రభుత్వం అప్పగిస్తుందని విమర్శించారు. సంపన్నులు పేద కుటుంబాలను అప్పగించే దానికంటే కార్మికులకు వేతనాలు పెంచాలని ప్రభుత్వం జీవో ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వేతనాలు పెరిగితే ఆదాయం పెరుగుతుందని, ఆస్తి పెరిగితే ఆత్మగౌరవం పెరుగుతుందని అన్నారు. కెవిపిఎస్ కుల సంఘం కాదని ప్రజా సంఘమని అన్నారు. సిపిఎం కు అనుబంధ సంఘాలు ఏమీ లేవని అన్నారు. న్యాయం కోసం పోరాటం చేస్తే మద్దతు తెలియజేయటం జరుగుతుందని అన్నారు. దళిత, గిరిజనుల సర్పంచులు అవమానాలకు పాల్పడితే వారి తరఫున పోరాడింది కేవీపీఎస్సీ అని అన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శామ్యూల్ ఆనందకుమార్ మాట్లాడుతూ కుల రహిత సమాజం కొరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రతత్వం ఈ మూడు ఉంటే సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అట్టడుగున ఉన్న దళితులకు న్యాయం చేయలేకపోయినా రాజకీయ సమానత్వాన్ని అందించారని అన్నారు. రాజకీయ సమానత్వం అంటే ఓటు హక్కు ప్రజలందరికీ కల్పించారని అన్నారు. కానీ నేడు ఓటు హక్కును దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. డబ్బులకు ఓటు అమ్ముకొని మంచి ప్రభుత్వాలను ఎన్నుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఓటు హక్కును కూడా పాలక పార్టీలు దొంగిలిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయని అన్నారు. రాజకీయ న్యాయం జరగాలంటే మంచి ప్రభుత్వాలను ఎన్నుకోవాలని కోరారు. మంచి ప్రభుత్వాలు ఎన్నికైతే నాణ్యమైన విద్యను, వైద్యాన్ని ప్రజలకు ఉచితంగా ఇస్తారని అన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పాలనలో దేశవ్యాప్తంగా దళిత, గిరిజనులపై దాడులు పెరిగిపోతున్నాయని అన్నారు. ఉత్తరప్రదేశ్లో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు లక్షల నలభై నాలుగు వేలు అఘాయిత్యాలు జరిగాయని అన్నారు. రాజకీయ పార్టీలు ఈవక్షతను రూపుమాపకుండా పాలక పార్టీలుగా ఉన్న పార్టీలు పనిచేస్తున్నాయని అన్నారు. కెవిపిఎస్ ఏర్పడి అనేక పోరాటాలు చేసి సాధించుకోవడం జరిగిందని తెలిపారు. 1998 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రవ్యాప్తంగా దళిత, గిరిజన వాడల్లో జరుగుతున్న కుల వివక్షత పాటించే విధానాలపై సర్వే చేసి ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి వివరించడం జరిగిందని అన్నారు. అయితే చంద్రబాబు నాయుడు హేళన చేసి మాట్లాడాలని అన్నారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో కెవిపిఎస్ పోరాటం చేసి ఏకసభ్య కమిషను వేయించడం జరిగిందని అన్నారు. ఆ కమిషన్కు చైర్మన్ జస్టిస్ పున్నయ్యని వేసి రాష్ట్రవ్యాప్తంగా పరిశీలన చేసి ఆనాటి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. మళ్లీ దానిపై పోరాటం చేసి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ వచ్చేలా పోరాటం చేసామని అన్నారు. కాగా గత కార్యక్రమాల నివేదికను ఎన్ కిషోర్ ప్రవేశపెట్టి ప్రసంగించారు. అనంతరం 15 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గుంటూరు జిల్లా కెవిపిఎస్ అధ్యక్షులుగా వైకమలాకర్, జిల్లా కార్యదర్శిగా జే నవీన్ ప్రకాష్, ఉపాధ్యక్షులుగా బి వెంకటేశ్వర్లు, జి లూథర్ పాల్, సహాయ కార్యదర్శులుగా ఎస్ దుర్గారావు, కే రమేష్ లను ఎన్నుకున్నారు. తొలుత కెవిపిఎస్ పతాకాన్ని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి ఆవిష్కరించారు. ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలను ఆలపించారు. మహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి వై నేతాజీ పాల్గొన్నారు.

## మంగళగిరి పీఏసీఎస్ చైర్ పర్సన్‌గా గాదె పిచ్చిరెడ్డి నియామకం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**



మంగళగిరి నియోజకవర్గంలో పలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్)కు పాలక వర్గాలను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీచేసింది. మంగళగిరి పీఏసీఎస్ ఛైర్ పర్సన్ గా గాదె పిచ్చిరెడ్డి, సభ్యులుగా వాసా వేణు కుమార్, అందే శివశంకరరావు, నూతక్కి పీఏసీఎస్ చైర్ పర్సన్‌గా వల్లూరు వెంకటేశ్వరరావు, సభ్యులుగా ఈమని రామ్మోహనరెడ్డి, ఎం కోటేశ్వరరావు, పెనుమాక పీఏసీఎస్ చైర్ పర్సన్ గా కళ్లం శివ గోవిందరెడ్డి, సభ్యులుగా ఎన్ సాంబశివరావు, ఎస్ రమ, యర్రబాలెం పీఏసీఎస్ చైర్ పర్సన్ గా బత్తినేని అంజయ్య, సభ్యులుగా ఎ శ్రీనివాసరావు, డి శివశంకరరావు, కురగల్లు పీఏసీఎస్ చైర్ పర్సన్ గా శీలం గోపినాథ్, సభ్యులుగా టీ కృష్ణారావు, జీ కోటేశ్వరరావు నియమితులయ్యారు.

## రాఖీ కట్టించుకుందామని వెళ్తూ వ్యక్తి మృతి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా నిడమానూరు వద్ద లారీ ఢీకొని షేక్ మహ్మద్ హారిఫ్ మస్తాన్ (26) అనే యువకుడు మృతి చెందాడు. రాఖీ పండుగ సందర్భంగా తన అక్క (బాబాయి కుమార్తె)తో రాఖీ కట్టించుకోవడానికి విజయవాడ వెళ్తుండగా ఈ ఘోరం జరిగింది. లారీని దాటబోయే క్రమంలో ద్విచక్రవాహనం హ్యాండిల్ లారీకి తగిలి అదుపుతప్పి కిందపడటంతో లారీ అతని మీదుగా వెళ్లింది. నరసరావుపేటలోని ఇస్లాంపేటకు చెందిన మస్తాన్ ఏలూరులోని ఎస్ బీఐ క్రెడిట్ విభాగంలో పనిచేస్తున్నాడు. అతని తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## స్మార్ట్ మీటర్ల బిగింపు విరమించుకోవాలి

**– మేకపోతుల శ్రీనివాసరెడ్డి**



**మాచర్ల, మేజర్ న్యూస్ :** పేద మధ్యతరగతి కుటుంబాలపై భారం పెరిగేలా స్మార్ట్ మీటర్ల బిగింపు, విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి,సిపిఎం ఎం.సి.పి. ఐయు, జె.బి.పి పార్టీల నాయకులు బండ్ల మహేష్, మాచవరపు నాగేశ్వరరావు, జెట్టిపాలెం వెంకటేష్ జాంబ వంతరాజు విద్యుత్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపుతో పేద మధ్య తరగతి కుటుంబాలకు తీరని నష్టం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమానికి పాటుపడాల్సిన ప్రభుత్వాలు, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ పేదలపై భారాన్ని మోపేలా కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారన్నారు. నాడు వైసిపి హయాంలో స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని విరమించుకోవా లని డిమాండ్ చేసిన నేటి పాలకులు ఇప్పుడు ఎందుకు నోరు మెదపటం లేదో సమాధానం చెప్పాలన్నారు. ముందుగానే డబ్బులను చెల్లించి కరెంటు కొనాలనేది పేదవారికి కష్టంతో కూడుకున్న పని అన్నారు. స్మార్ట్ మీటర్లతో టెక్నికల్ సమస్యలు ఉంటాయని, ఎక్కువగా రైతు కుటుంబాలకు విద్యపై అవగాహన ఉండదని అలాంటి ఇండ్లకు స్మార్ట్ పీటర్లు బిగిస్తే, అర్ధరాత్రి గృహాలలో విద్యుత్ సరఫరా అర్ధాంతరంగా ఆగే పరిస్థితులు లేకపోలేదన్నారు. ఇలాంటి దుర్మార్గమైన ఆలోచన ప్రభుత్వాలు వెంటనే విరమించుకోవాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా అధికారంలో ఉన్నప్పుడు మరోలా రాజకీయ నాయకులు మాట మార్చడం మంచిది కాదన్నారు. కార్యక్రమంలో సిపిఐ మాచర్ల, దుర్గి సెక్రటరీలు మిద్దె పోగు బాబురావు, కాలా శివయ్య, కొనపర్తి బ్రహ్మాచారి, నర్రా రంగ స్వామి, వెనగంటి చిన్నరామయోగి, కందుకూరి కిరణ్, వీరాచారి, బ్రహ్మాచారి చిట్టిప్రోలు అమరేశ్వర రావు, గరటారావు తదితరులు పాల్గొన్నారు.

## బారికేడ్ లకూ కళ్లుంటాయ్.. ట్రాఫిక్ ఉల్లంఘనలకు చెక్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు పోలీసులు ట్రాఫిక్ నియంత్రణలో వినూత్న పద్ధతిని అవలంబిస్తున్నారు. కూడళ్ల వద్ద బారికేడ్లకు సీసీ కెమెరాలు, మైకులు, సౌర పలకలు అమర్చి, వాటిని కంట్రోల్ రూమ్ నుండి ఆపరేట్ చేస్తున్నారు. దీని ద్వారా ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాలను పర్యవేక్షిస్తున్నారు. నరసరావు పేటలోని కలెక్టరేట్, రద్దీ కూడళ్లు, రైల్వే స్టేషన్ రోడ్లలో వీటిని ఏర్పాటు చేశారు. ఉల్లంఘనలను కూడా గుర్తిస్తున్నారు. రాష్ట్రంలోనే ఇది తొలి ప్రయత్నమని ఎస్పీ కంచి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 200 యూనిట్లు ఏర్పాటు చేశారు.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జులై 28 - ఆగస్టు 3**

- అమెరికాలో కొత్తగా 8 ఇండియా కాన్సులర్ అప్లికేషన్ సెంటర్ల(ఐసీఏసీ)ను భారత్ తెరిచింది. డాలస్, బోస్టన్, కొలంబస్, డెట్రాయిట్, ఎడిసన్, ఒర్లాండో, రాలీ, శాన్‌జోసలలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలను అమెరికాలోని భారత రాయబారి వినయ్ క్వాత్రా వర్చువల్‌గా ప్రారంభించారు.
- బ్రిటన్‌లో స్థిరపడ్డ ప్రముఖ భారతీయ ఆర్థిక శాస్త్రవేత్త మేఘనాథ్ దేశాయ్ (85) కన్నుమూశారు
- పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించేందుకు తాము సిద్ధమేనని కెనడా ప్రధాని కార్నీ ప్రకటించారు.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.
- భారత్ వస్తువులపై 25శాతం సుంకాలు వేసిన అమెరికా నుంచి ఎఫ్-35 స్టెల్త్ ఫైటర్ జెట్లు కొనుగోలు చేయకూడదని భారత్ భావిస్తోంది.
- పదహారేండ్లలోపు పిల్లలు యూట్యూబ్ వినియోగించడంపై ఆస్ట్రేలియా ప్రభుత్వం నిషేధం విధించింది. టీనేజర్ల మెంటల్ హెల్త్‌పై సోషియల్ మీడియా ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని ఆస్ట్రేలియా ప్రభుత్వం ఈ సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది.
- థాయ్‌లాండ్, కాంబోడియా కాల్పుల విరమణకు అంగీకరించాయి. మలేషియా మధ్యవర్తిత్వంలో ఈ కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది.
- ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్ మార్కోస్ జూనియర్ (Ferdinand R Marcos Jr) ఆగస్టు 4 నుంచి 8 వరకు భారత్‌లో పర్యటించనున్నారు.
- పాకిస్థాన్‌తో చమురు నిల్వలపై వాణిజ్య ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
- ఫిడే ఉమెన్స్ చెస్ వరల్డ్ కప్ విజేతగా నిలిచి, ప్రతిష్టాత్మక గ్రాండ్ మాస్టర్ టైటిల్ సాధించిన తొలి భారతీయురాలగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచారు.
- ప్రపంచంలో జనాభా పరంగా రెండో స్థానంలో ఉన్న చైనా జనాభాను మరింత పెంచడానికి కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. పిల్లల సంరక్షణ కోసం తల్లిదండ్రుల ఖాతాలలోకి ఒక్కో బిడ్డకు ఏడాదికి 500 డాలర్ల (సుమారు రూ.43వేలు) నగదు బదిలీ చేయాలని నిర్ణయించింది.

## రాష్ట్రీయం

**జులై 28 - ఆగస్టు 3**

- 2023 సంవత్సరానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులలో ఉత్తమ తెలుగు చిత్రంగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరీ నిలిచింది. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్‌మాన్ చిత్రం, ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డును సొంతం చేసుకున్నారు.
- వచ్చే రెండేళ్ల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్‌కు లక్ష కోట్ల రూపాయల విలువైన రహదారి ప్రాజెక్టులను మంజూరు చేస్తామని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్‌గడ్కరీ ప్రకటించారు.
- 'అన్నదాత సుఖీభవ' పథకం కింద కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్‌తో ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్రప్రభుత్వం రూ.14 వేలు కలిపి ఏటా రూ.20 వేల నగదును జమ చేస్తుందని ఏపీ సీఎం అన్నారు.
- భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ-ఆఫీసు విధానం అమలు ప్రారంభమైంది.
- ప్రముఖ సాహిత్య విమర్శకుడు, కవి, ద్రవిడ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ(78) కన్నుమూశారు.









## జాతీయం

**జులై 28 - ఆగస్టు 3**

- భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తూ ట్రంప్ చేసిన 'డెడ్ ఎకానమీ' వ్యాఖ్యలతోపాటు ఆపరేషన్ సిందూర్, మహాదేవ్‌లపై విపక్షాల విమర్శలను మోదీ తిప్పికొట్టారు. "ప్రపంచ పరిస్థితులు అస్థిరంగా ఉన్నాయి. ప్రతి దేశం తన సొంత ప్రయోజనాలనే చూసుకుంటోంది. మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తున్న వేళ మన ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. దేశంకోసం ఏది ఉత్తమమో దాన్నంతా ప్రభుత్వం చేస్తోంది." అని అన్నారు. 'మేక్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రజలను ఆయన కోరారు.
- ప్రధాని దేవెగౌడ మనవడు, జేడీఎస్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు(34) బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.
- పీఎం కిసాన్ యోజన కింద దేశవ్యాప్తంగా ఉన్న 9.70 కోట్లమంది రైతుల ఖాతాల్లో రూ.20,500 కోట్ల నిధులను ప్రధాని మోదీ జమ చేశారు. ఇది 20వ విడత సాయం. పీఎం కిసాన్ పథకాన్ని ఫిబ్రవరి 2019లో మోదీ ప్రారంభించారు. ఇప్పటివరకు అన్నదాతల ఖాతాల్లో 3.90 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వం జమ చేసింది.



- మాలేగావ్ పేలుళ్ల కేసులో ముంబై ప్రత్యేక కోర్టు ప్రజ్ఞా ఠాగూర్, లెఫ్టినెంట్ కల్నర్ ప్రశాంత్ శ్రీకాంత్ పురోహిత్, మరో ఐదుగురి నిర్దోషులుగా ప్రకటించింది.
- 2023 సంవత్సరానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను ప్రకటించారు. జాతీయ ఉత్తమ చిత్రంగా 12th ఫెయిల్‌కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డుకు షారుక్ ఖా (జవాన్), విక్రాంత్ మస్సే(12thఫెయిల్) ఎంపి య్యారు.
- ప్రపంచంలో ఇంతకుముందెన్నడూ లేని ప్రత్యేక బ్ల గ్రూప్‌ను కర్ణాటకకు చెందిన ఓ మహిళ గుర్తించారు. ఈ గ్రూప్‌నకు శాస్త్రవేత్తలు సీఆర్‌ఐ (క్రిబ్) అని నామకరణం చేశారు.
- బ్రిటీష్ పాలనలో భారత్ నుంచి తరలిపోయి బుద్ధుడి పవిత్ర అవశేషాలను 127 ఏళ్ల తర్వా తిరిగి స్వదేశానికి తీసుకొచ్చారు.
- పహల్గామ్, బైసరన్ లోయలో అమాయకులై పర్యాటకులను కాల్చి చంపిన టెర్రరిస్టులను హిర్వా-లిద్వాన్ ప్రాంతంలో జరిగిన ఆపరేషన్ మహాదే ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు కాల్చి చంపాయి.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, నాసా కలిసి ప్రయోగించిన నైసార్ ఉపగ్రహాన్ని జీఎస్‌ఎ వీ-ఎఫ్16 వాహక నౌక నింగిలోకి మోసుకెళ్లింది ఇప్పటివరకు ప్రపంచ దేశాలు ప్రయోగించి వాటిలో ఇదే అత్యంత ఖరీదైన ఉపగ్రహం.
- వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఇస్రో చేపట్టిన ప్రతిష్మాత్మక గగన్‌యాన్ మిషన్‌ భాగంగా ఈ ఏడాది డిసెంబరులో ముందు 'వ్యోమమిత్ర' అనే రోబోను అంతరిక్షంలో పంపుతామని ఇస్రో చైర్మన్ నారాయణన్ తెలిపారు
- సంప్రదాయ వార్‌హెడ్‌లను మోసుకెళ్లే సామర్థ్యం కగిన స్వల్పశ్రేణి మిస్సైల్ ప్రళయ్ క్షిపణి పరీక్షల ఒడిసా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం విజయవంతంగా నిర్వహించారు. ఉపరితలం నుం ఉపరితలంపై ఉన్న లక్ష్యాలను ఛేదించగల ఈ క్షిప 500 నుంచి 1000 కిలోల వార్‌హెడ్‌ల మోసుకెళ్లగలదు. 150- 500 కిలోమీట దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు.

## విద్య, ఉద్యోగ సమాచారం

**ఏపీ కానిస్టేబుల్ తుది ఫలితాలు**

ఏపీ పోలీస్ శాఖకు సంబంధించిన కానిస్టేబుల్ పోస్టుల తుది ఫలితాలు విడుదలయ్యాయి. మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఫలితాలను విడుదల చేశారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ ద్వారా పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ https://slprb.ap.gov.in లో ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

మొత్తం ఖాళీ పోస్టులు: 6,100
దరఖాస్తు చేసిన అభ్యర్థుల సంఖ్య: 5.3 లక్షలు
పరీక్షకు హాజరైన వారు: 4.59 లక్షలు
ఫైనల్ రౌండ్‌కి అర్హత పొందిన అభ్యర్థులు: 33,921 మంది
ట్రైనింగ్ ప్రారంభం: సెప్టెంబర్ 2025
పూర్తి ట్రైనింగ్ గడువు: 9 నెలలు

**CAT 2025 రిజిస్ట్రేషన్**

భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన మేనేజ్‌మెంట్ ప్రవేశ పరీక్ష అయిన కామన్ అడ్మిషన్ టెస్ట్ (CAT) 2025 రిజిస్ట్రేషన్ ప్రకియ ప్రారంభమయింది. CAT అనేది భారతదేశంలోని ప్రముఖ బిజినెస్ స్కూల్స్‌లో ఎంబీఏ, పిహెచ్‌డి వంటి మేనేజ్‌మెంట్ కోర్సులకు అడ్మిషన్ కోసం నిర్వహించే జాతీయస్థాయి ప్రవేశ పరీక్ష. ఈ సంవత్సరం ఈ పరీక్షను ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (IIM) కోజికోడ్ నిర్వహిస్తోంది. ఆసక్తిగల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ iimcat.ac.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తు విధానం:**

iimcat.ac.in వెబ్‌సైట్‌కి వెళ్లి సూచనలను అనుసరించి రిజిస్టర్ చేసుకోవాలి.

CAT 2025 కి దరఖాస్తు చేసుకోవడానికి, అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొన్న కనీస మార్కులతో




గ్రాడ్యుయేట్ డిగ్రీని కలిగి ఉండాలి.

- రిజిస్ట్రేషన్ ఫీజులు- SC/ST/PwD: రూ. 1,300
  అన్ని ఇతర వర్గాలు: రూ. 2,600
- పరీక్ష తేదీ: నవంబర్ 30, 2025 (ఆదివారం)
  సెషన్‌లు: ఒకే రోజులో 3 సెషన్‌లు
- అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్: నవంబర్ 5 నుండి నవంబర్ 30, 2025 వరకు
- ఫలితాల తేదీ (తాత్కాలిక): జనవరి 2026 మొదటి వారం

**విద్యార్థుకు రవాణా భత్యం**

విద్యార్థుల నివాసం నుంచి కిలోమీటరు కంటే ఎక్కువ దూరంలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, మూడు కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలకు రవాణా భత్యం చెల్లిస్తారు. వీరితో పాటు సెకండరీ పాఠశాలలు 5 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే రవాణా భత్యం విద్యార్థుకు చెల్లించనున్నారు. ఈ మేరకు విద్యార్థులకు దూరాన్ని బట్టి నెలకు రూ.600 చొప్పున ఏడాదికి రూ.6 వేల వరకు సర్కార్ చెల్లించనుంది. అయితే ఈ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వినియోగిస్తూ ఉంటేనే రవాణా భత్యం అందుతుంది. రవాణా భత్యాన్ని కూడా ప్రభుత్వం నేరుగా విద్యార్థుల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలోనే జమ చేయనున్నారు.

**ఎంబీబీఎస్, బీడీఎస్ యాజమాన్య కోటాలో ప్రవేశాలు ..**

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు, అన్ ఎయిడెడ్, మైనారిటీ మెడికల్, డెంటల్ కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ యాజమాన్య కోటా కింద ప్రవేశాలకు ఆగస్టు 7వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని, అర్హత కలిగిన విద్యార్థులు ఆలోపు దరఖాస్తు చేసుకోవాలని కాళోజీ ఆరోగ్య వర్సిటీ స్పష్టం చేసింది. కేటగిరీ-బి, కేటగిరీ-సి (ఎ ఆర్‌ఐ కోటా) కింద అర్హులైన అభ్యర్థులు ప్రవేశాల కోస దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంది. ఈ ఏడాదికి ప్రైవే కళాశాలల్లో ఏ కేటగిరీ కన్వీనర్ కోటా కింద అభ్యర్థు రూ.60 వేలు, కేటగిరీ-బి కింద రూ.11.55 లక్ష నుంచి రూ.13 లక్షల వరకు ఫీజు కింద చెల్లించాల పేర్కొంది.

**ఏపీపీఎస్సీ పరీక్షలలో సంస్కరణలు**

వివిధ విభాగాల్లో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబధించి ఏపీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక కమిషన్ నిర్వహించే ఉద్యోగాల భర్తీకి జారీ చేసే నోటిఫికేషన్‌లో ఇచ్చిన పోస్టుల సంఖ్యకు 200 రెట్లు దరఖాస్తు దాటితేనే ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహిస్తారు. అంటే 10 పోస్టులకు ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే వచ్చే దరఖాస్తు 200 రెట్లు దాటితే అంటే 20 వేలకు పైగా దరఖాస్తు వస్తేనే ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు.

ప్రస్తుతం ఏపీపీఎస్సీ ఉద్యోగాల సంఖ్యతో నిమిత్త లేకుండా దరఖాస్తులు 25 వేలు దాటితే ఆయా పోస్టుల సంబంధించిన నియామక పరీక్షలను ప్రిలిమ్స్, మెయిన్ విధానంలో నిర్వహిస్తున్నారు. దీనివల్ల సమయం వృ అవుతోందని, ఖర్చు కూడా ఎక్కువగా ఉంటోంద కమిషన్ భావిస్తోంది. అందుకే ఖాళీల సంఖ్య కం దరఖాస్తు చేసిన అభ్యర్థుల సంఖ్య 200 రెట్లు మించితే ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాలని ఏపీపీఎస్సీ ప్రభుత్వాని తెలిపింది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఆమోది ఏపీపీఎస్సీ భర్తీ చేసే ఉద్యోగాల్లో చాలా వాటికి కేవల ఒక్క పరీక్ష మాత్రమే నిర్వహించే అవకాశం ఉం దీనివల్ల అభ్యర్థులకు సమయం ఆదా అవటంతో పాటు రెండు సార్లు పరీక్షలకు హాజరయ్యే బాధ తప్పుతుంది.

# కొల్లి శారద హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ షాప్‌ల వేలం వాయిదా

**– నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు,నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** ఈ నెల 12,13,14 తేదీల్లో జరగాల్సిన నగరపాలక సంస్థ కొల్లి శారద హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ షాప్ ల వేలం తాత్కాలికంగా వాయిదా వేసినట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన గుంటూరు నగరంలో రాష్ట్ర గవర్నర్ పర్యటన, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు 15వ తేదీ వరకు ఉన్నాయని, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది ఆయా కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నందున ఈ నెల 12,13,14 తేదీల్లో జరగాల్సిన కొల్లిశారద హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ షాప్ ల వేలం తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు. త్వరలో వేలం నిర్వహణ తేదీలు తెలియచేస్తామన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకి పోటీలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ తెనాలి వైకుంటపురం ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అరవింద పాఠశాలలో పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందినటువంటి విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలు సబ్ జూనియర్స్ సీనియర్స్ విభాగాలలో పోటీల్లో నిర్వహించారు. సబ్ జూనియర్స్ విభాగంలో పర్యావరణ పరిరక్షణ మీద జూనియర్స్ విభాగంలో జాతీయస్థాయి స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న నాయకుల ఫోటోలు గురించి సీనియర్ విభాగంలో స్వాతంత్ర ఉద్యమంలో జరిగిన వివిధ ఘట్టాలలో వారికి ఇష్టమైనటువంటి ఘట్టాన్ని గురించి డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పుట్టినరోజుకు అవకాశం కల్పించిన అరవింద పాఠశాల యాజమాన్యానికి పోటీలు నిర్వహించిన డ్రాయింగ్ టీచర్ వెంకట కృష్ణకు రోటరీ క్లబ్ తరఫున ధన్యవాదాలు తెలిపారు. పోటీలలో విజేతలకు ఆగస్టు 15వ తేదీ రోటరీ కార్యాలయం వద్ద బహుమతి ప్రధానం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు నెల్లూరు వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్, కార్యదర్శులు గుమ్మడి వెంకటనారాయణ పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో పేద విద్యార్థుల అడ్మిషన్లకు నోటిఫికేషన్ లివిడుదల

**నరసరావు పేట మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు అన్-ఎయిడెడ్ స్కూళ్లలో పేద, బలహీన వర్గాల విద్యార్థులకోసం అదనపు నోటిఫికేషన్ విడుదలైంది. 2025-26 విద్యా సంవత్సరానికి 1వ తరగతిలో కేటాయించిన 25% సీట్లలో ఖాళీలను భర్తీ చేస్తారు. ఈనెల 12-20 వరకు ఆన్లైన్లో అప్లై చేయొచ్చు అని అధికారిక ప్రకటన విడుదలైంది. ఆగస్టు21న అర్హత నిర్ధారణ, 25న లాటరీ ఫలితాలు, ఆగస్టు 31న అడ్మిషన్ల ఖరారు ఉంటుంది. అడ్రస్ కోసం ఆధార్/ఓటర్ ఐడీ, ఆదాయ ధృవీకరణకు రేషన్ కార్డు సరిపోతుందనీ ప్రకటనలో తెలిపారు. ఒకసాని పేద విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.



# ఘనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ జన్మదిన వేడుకలు



**గుంటూరు మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని గుంటూరు ఎస్సీ మోర్చా కార్యాలయంలో కేక్ కట్ చేసి జ్యూస్ ప్యాకెట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ ధారా అంబేద్కర్ అధ్యక్షత వహించారు. జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా బిజెపి అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు హాజరైనారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సారథ్యం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న యాత్ర కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని క్షేత్రస్థాయిలో కార్యకర్తలు బలపడుతున్నారని వారు మరిన్ని జన్మదినాలు ఆ భగవంతుని ఆశీస్సులతో జరుపుకోవాలని అన్నారు. జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ దారా అంబేద్కర్ మాట్లాడుతూ మాధవ్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ లో సొంతగా జెండా ఎగర వేస్తుందని మోడీ వికసిత భారత్ 2047 లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. అనంతరం పేదలకు నిత్యవసర సరుకులు అయిన బియ్యం, కూరగాయలు తిరుపతిరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం నాలుగో మండలం అధ్యక్షులు ఒక్కలగడ్డ తిరుమలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, దళిత యువసేన రాష్ట్ర అధ్యక్షులు రాయపూడి ప్రసాద్, ఎస్సీ మోర్చా నాయకులు లేమల్ల ప్రవీణ్, ఆశా వర్కర్ల సంఘ నాయకురాలు రమణ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ చేయూత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భవతికి రక్త దానం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టనానికి చెందిన గర్భవతి షేక్ సల్మా ఆదివారం నరసరావు పేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వటం జరిగింది. బ్లడ్ పర్సంటేజ్ చాలా తక్కువుగా ఉందని వెంటనే బ్లడ్ ఏక్కించాలని కుటుంబ సభ్యులకు డాక్టర్ తెలియజేశారు. వెంటనే సత్తెనపల్లి పట్టణానికి చెందిన అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ సభ్యులను సంప్రదించగా సంస్థ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి నరసరావు పేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి గర్భవతి సల్మాకి బ్లడ్ ఇవ్వటం జరిగింది. వెంటనే స్పందించి బ్లడ్ ఇచ్చిన అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు షేక్ సల్మా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

# పేద మహిళలకు చీరల పంపిణీ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నగరంలోని ఇందిరా నగర్లో సిపిఐ సీనియర్ నాయకులు స్వర్గీయ వుడతా శ్యామసుందరరావు వర్ధంతిని పురస్కరించుకొని టీడీపీ శాశ్వత సభ్యులు వుడతా శ్రీనివాసరావు (బీరువాల శీను) అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు చీరలు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వర్గీయ శ్యామసుందరరావు చిత్రపటానికి వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ శ్యామసుందరరావు సిపిఐ నాయకుడిగా ఆనాడు ఇందిరా నగర్ ఏర్పాటులో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేశారన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలతో పాటు, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో పని చేశారన్నారు. తల్లిదండ్రులు గతించిన తర్వాత వారిని మరిచిపోతున్న తరుణంలో శ్యామసుందరరావు పేరు మీద ఆయన కుమారులు పేద మహిళలకు చీరలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ, పట్టణ కార్యదర్శులు చిన్ని తిరుపతయ్య, అన్నవరపు ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, వివిధ పార్టీల నాయకులు అన్నం నాగబాబు, కంచర్ల కాశయ్య, జొన్నాదుల రామాంజనేయులు, వుడతా వెంకటేశ్వరరావు, హరి ప్రసాద్, కోలా వీరాంజనేయులు, అందే నాగప్రసాద్, మునగపాటి వెంకటేశ్వరరావు, గోసాల రాఘవ, తిరువీధుల కిరణ్ పాల్గొన్నారు.


# యర్రం శ్రీనివాసరావు భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :**

నెల్లూరు జిల్లా, కావలి వద్ద తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండలంలోని పెద్ద అగ్రహారం గ్రామానికి చెందిన యర్రం శ్రీనివాసరావు భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పిడుగురాళ్ల జ.డ్.పి.టి.సి సభ్యులు జంగా కోటయ్య నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

# నూతన పట్టు వస్త్ర బహుకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొండమోడు సమీపాన గల రాయల్ కన్వెన్షన్ హాల్ నందు వడ్డవల్లి కోటేశ్వరరావు(చిన్ని) - శ్రీమతి విజయలక్ష్మి మనవడు రిషి (నరసింహారావు - శ్రీమతి వాణి కుమారుడు) నూతన పట్టు వస్త్ర బహుకరణ కార్యక్రమానికి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు విచ్చేసి చిరంజీవి రిషి ని ఆశీర్వదించడం జరిగింది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దాచేపల్లిలో జరిగిన ఇంటర్ విద్యార్థిపై అఘాయిత్యాన్ని తీవ్రంగా ఖండించిన కాసు



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :**

దాచేపల్లిలో జరిగిన ఇంటర్ విద్యార్థి నీ సీనియర్ విద్యార్థులు అమానుషంగా అతనిని కొట్టడం కరెంటు షాక్ పెట్టడం ఇలాంటి మళ్లీ పునరావతం కాకుండా కూటమి ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా విద్యా శాఖ మంత్రి లోకేష్ ఆయన శాఖ తప్పితే మిగతా శాఖలు చూసుకుంటున్నాడు ఆ శాఖ లో ఏమి జరుగుతుంది అని మండిపడ్డారు కాసు మహేష్ రెడ్డి.

# అర్జీ స్థితిగతుల వివరాలకు 1100

**గుంటూరు మేజర్ న్యూస్ :**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్) ను సోమవారం మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారులి. అర్జీదారులు వారి యొక్క అర్జీలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చును. అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్కస్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100లి (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని ఆ పత్రిక ప్రకటనలో జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి ఆ ప్రకటనలో విజ్ఞప్తి తెలిపారు.